## క్లుప్తంగా

### హాస్యాస్పదంగా దామచర్ల ప్రసంగం

కొత్తపట్నం: అసలే అన్నీ అబద్ధాలు.. దానికితోడు ఎవరి వద్ద ఏం మాట్లాడుతున్నారో కూడా సంబంధం లేకుండా వ్యాఖ్యలు.. పొలాలే లేని ప్రజల వద్దకు వెళ్లి పొలాలు జగన్ లాక్కుంటాడంటూ ప్రసంగాలు.. వెరసి... కొత్తపట్నం మండలంలో బుధవారం రాత్రి టీడీపీ ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్ ఎన్నికల ప్రచారంలో చేసిన ప్రసంగం పలు విమర్శలకు తావిచ్చింది. సంకువారిగుంట నుంచి మడనూరు, ఈతముక్కల, రాజుపాలెం, వజ్జిరెడ్డిపాలెం, గవళ్లపాలెం, కొత్తపట్నం మీదుగా కె.పల్లెపాలెం వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కె.పల్లెపాలెం బంగారమ్మ గుడి ఆలయం ముందు దామచర్ల జనార్దన్ మత్స్యకారులనుద్దేశించి మాట్లాడుతూ ఓట్ల కోసం మోసపూరితమైన అబద్ధపు హామీలు ఇవ్వడమే కాకుండా భూమి లేని మత్స్యకారుల వద్ద ప్రసంగమంతా భూమి గురించే మాట్లాడటంతో స్థానికులు విస్తుపోయారు. మత్స్యకారులకు ఏం చేస్తారో చెప్పాల్సిందిపోయి భూమి గురించి చెప్పడంతో అసంతృప్తికి గురయ్యారు. ఏందిరా.. మనోళ్లకి పొలాలున్నాయా, ఆ పొలాలు జగన్ లాక్కుంటాడా.? ఆయనే అమ్ముకుంటాడా.? ఆయన ఇచ్చింది దొంగపట్టాలా.? అంటూ జనార్దన్ ప్రసంగంపై జోకులు వేసుకుని మత్స్యకారులు నవ్వుకున్నారు. పైగా, తాము అధికారంలోకి వచ్చిన తరువాత మీ భూములు మీకిస్తాం.. పాసు పుస్తకాలు కూడా ఇస్తామని జనార్దన్ చెప్పడంతో.. పల్లెపాలెంలో నిద్ర లేస్తే సముద్రం మీద చేపల వేటకు వెళ్లి జీవించే మత్స్యకారులకు ఏమీ అర్థం గాక ప్రసంగం మధ్యలోనే అక్కడి నుంచి వెళ్లిపోయారు. మత్స్యకారులకు ఏం చేస్తారో ఒక్క ముక్క కూడా చెప్పకుండా ఏవేవో మాట్లాడటం ఏంటని చర్చించుకున్నారు.

# ఆదరించిన నేతకు అండగా ఉందాం

- ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం
- సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించుకుందాం
- ఎన్నికల ప్రచారంలో మంత్రి మేరుగు నాగార్జున


ఉప్పుగుండూరులో మంత్రి మేరుగు నాగార్జున ప్రచారంలో భారీగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు

నాగులుప్పలపాడు: పేదరికం అనేదే లేకుండా చేసేందుకు ప్రతి పేద కుటుంబాన్ని ఆర్థికంగా ఆదరించిన సీఎం జగనన్నకు మనందరం అండగా ఉందామని వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉప్పుగుండూరు, చదలవాడ గ్రామాల్లో గడపగడపకు మేరుగు నాగార్జున కార్యక్రమం నిర్వహించారు. ఉప్పుగుండూరు గ్రామానికి వచ్చిన మంత్రి మేరుగు నాగార్జునకు వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ఏర్పాట్లు చేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి దేశ చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించారని కొనియాడారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో సాగుతోందని, తిరిగి ఇలాంటి సంక్షేమ పాలన అమలు కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని మనందరం గెలిపించాలని కోరారు. జగనన్న పాలన వలన ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని, ఆ విషయాన్ని నాయకులందరూ ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలియజేయాలని కోరారు. జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడానికి మీ అందరి ఆశీర్వాదాలు కావాలని ప్రజలను కోరాలన్నారు. ఈ నెల 13 పోలింగ్ తేదీలోపు ప్రతి ఒక్క నాయకుడు గ్రామంలోని ఒక్కో ఇంటిని కనీసం 3 సార్లయినా సందర్శించి జగనన్న చేసిన మేలును వివరించి ఆయనకు అండగా ఉండాలని కోరాలన్నారు. ఉప్పుగుండూరు గ్రామంలో మంత్రి నాగార్జునను యాదవ రాజులు గజమాలతో సత్కరించి గొర్రెపిల్లను బహూకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనగంటి పిచ్చిరెడ్డి, పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ యాదాల రత్నభారతి, పార్టీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, మాదాసు రాంబాబు, మద్దిసాని నాగేశ్వరరావు, సర్పంచ్‌లు దేవరకొండ జయమ్మ, దాసరి వరప్రసాద్, ఎంపీటీసీలు తాటి అనురాధ, మున్నంగి వెంకట్రావు, వాసు పంతులు, కొంజేటి సురేష్, ఇమ్మిశెట్టి బాలకృష్ణ, పేరాల చెన్నకేశవులు, కొలకలూరి విజయ్‌కుమార్, సందెపోగు అనురాధయ్య, పక్కెల వజ్రంబాబు, కందుల దానియేలు, దేవరకొండ వెంకటేశ్వర్లు, కోడె సుబ్బారావు, గుడూరి రాంబాబు, తోకల శ్రీను, పాలపర్తి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


యాదవ రాజులు అందించిన గొర్రెపిల్లతో మంత్రి మేరుగు


ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున


28వ డివిజన్ కొండయ్యబంకువీధిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్య

# మాటపై నిలబడే బాలినేనిని గెలిపించాలి

- ఒంగోలు 27, 28 డివిజన్లలో బాలినేని కోడలు శ్రీకావ్య ఎన్నికల ప్రచారం

ఒంగోలు అర్బన్: పేదలకు ఇచ్చిన మాటపై నిలబడి మేలు చేసే వ్యక్తి ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అని ఆయన కోడలు శ్రీకావ్య కొనియాడారు. ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆయనను గెలిపించాలని కోరారు. బుధవారం స్థానిక 27, 28 డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం 28వ డివిజన్‌లో నిర్వహించిన ప్రచారంలో డివిజన్ కార్పొరేటర్ నీలం రాజు సరోజ, రాఘవతో కలిసి ఇంటింటికి తిరిగి ఒంగోలు నగరంలో గత ఐదేళ్లుగా జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. రానున్న ఐదేళ్లలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ప్రతిరోజూ తాగునీరు సరఫరా, తదితర భారీ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అన్నిరకాల మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ఎమ్మెల్యే బాలినేని ప్రణాళికలు సిద్ధం చేశారని శ్రీకావ్య తెలిపారు. సాయంత్రం 27వ డివిజన్‌లో నిర్వహించిన ప్రచారంలో డివిజన్ కార్పొరేటర్ జడా వెంకటేష్, అధ్యక్షుడు పరమేశ్వరరావుతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీకి ఓటేయాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమం నిర్విరామంగా కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలని, పేదల పక్షపాతి అయిన బాలినేనిని ఒంగోలు ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కరపత్రాలు అందజేస్తూ ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. 28వ డివిజన్‌లో గంటా రమ్యశ్రీ, సాయిశిల్ప, కరేటి కిరణ్‌బాబు, ఈదుపల్లి గురునాథం, మైనంపాటి సాయికుమార్, జ్వాలాపతి, శివప్రసాద్, వాసు రాఘవ, వెంకటసుబ్బయ్య, హరి, సుబ్బారావు, ప్రకాష్‌బాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొనగా, 27వ డివిజన్‌లో గంటా రామానాయుడు, భరత్, మధు, దుగ్గిరెడ్డి ఆంజనేయులురెడ్డి, సుందరయ్య, సుధీర్, బత్తుల ప్రమీల, జూటూరి శ్రీనివాసరావు, రాజాపానగల్‌రోడ్డు నాయకులు పాల్గొన్నారు.

**35వ డివిజన్‌లో బాలినేని శచీదేవి ప్రచారం...**

ఒంగోలులోని 35వ డివిజన్‌లో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగమూరురోడ్డు, తదితర ప్రాంతాల్లో పర్యటించి టీ, టిఫిన్ సెంటర్లు, ఇతర దుకాణాలు, షాపులను సందర్శించి ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఒంగోలు నియోజకవర్గానికి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి గత ఐదేళ్లుగా చేసిన మేలును వివరించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలన సాగిందన్నారు. రాష్ట్రం ఇలాగే సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించుకోవాలన్నారు. జగన్‌ను మరోసారి సీఎం చేసుకుంటే ఇంటింటికి సంక్షేమ పథకాలు, అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని శచీదేవి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


35వ డివిజన్ మంగమూరురోడ్డులో దుకాణదారులను ఓట్లు అభ్యర్థిస్తున్న బాలినేని శచీదేవి

# పాలిసెట్‌లో 89.3 శాతం ఉత్తీర్ణత

ఒంగోలు: పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్టు (పాలిసెట్)లో 89.3 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఏప్రిల్ 27న జిల్లాలోని 12 సెంటర్లలో ఈ పరీక్షలు నిర్వహించారు. 4930 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 4235 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 2683 మంది బాలురు, 1552 మంది బాలికలు ఉన్నారు. పరీక్షకు హాజరైన వారిలో 2369 మంది బాలురు, 1413 మంది బాలికలు వెరసి 3782 మంది ఉత్తీర్ణులయ్యారు. దీంతో ఉత్తీర్ణతా శాతం 89.3గా ఉంది. పరీక్షల నోడల్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మంచి ఉత్తీర్ణత శాతం లభించిందన్నారు. ఒంగోలు డీఏ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ సెంటర్ కూడా నిర్వహించామని చెప్పారు. తమ సెంటర్ నుంచి 270 మందికిగాను 244 మంది విద్యార్థులు పాలిసెట్ ప్రవేశాలకు అర్హత సాధించారన్నారు. 3913, 5124, 8411 ర్యాంకులను విద్యార్థులు సాధించుకున్నారని చెప్పారు.

# జగనన్నతోనే సంక్షేమం సాధ్యం


ముక్తినూతలపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

- పలు ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణుల ఎన్నికల ప్రచారం

కొత్తపట్నం/ఒంగోలు రూరల్: అన్ని వర్గాలు, అన్ని రంగాల్లోని పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఒంగోలు, కొత్తపట్నం మండలాల్లోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి వివరించి 2024 ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. మళ్లీ పథకాలన్నీ అమలు కావాలంటే ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తపట్నం మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఉప్పుటూరి కోటేశ్వరరావు, అక్కంగారి జాలయ్య, కొండూరి గోవింద్, మార్పూరి చక్రారెడ్డి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సుబ్బయ్య, సుధాకర్, శ్రీను తదితరులు పాల్గొనగా, ఒంగోలు మండలంలోని ముక్తినూతలపాడు, గుడిమెళ్లపాడు, త్రోవగుంట, కరవది గ్రామాల్లో ఎంపీటీసీ మన్నె శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పేరకం సుబ్బారావు, ప్రసన్నకుమార్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, దార్ల బాబూరావు, తాళ్లూరి రమేష్, త్రోవగుంటలో కార్పొరేటర్ సామ్రాజ్యం ప్రభాకర్‌రావు, యడవల్లి సాంబశివరావు, కట్టా గోపి, కట్టా సాంబయ్య, రవికుమార్, సుబ్బు, ముక్తినూతలపాడులో రాయపాటి అంకయ్య, రాయపాటి వెంకటేశ్వర్లు, ఆర్.వినయ్‌కుమార్, వినోద్, కార్పొరేటర్ ధనలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.


రాజుపాలెంలో..


కరవదిలో...

# దళితులంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలి


మాట్లాడుతున్న దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు వెంగళరావు

- దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు

ఒంగోలు: దళితులంతా వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక దళిత సంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని, ఆ దిశగా దళిత ఓటర్లు, దళిత భాగస్వామ్య సంఘాల కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. అంబేడ్కర్ రాజ్యాంగం అమలు కావాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించడం ఒక్కటే మార్గమన్నారు. సంక్షేమ పథకాలు నిరుపేదలకు, నిరుద్యోగుల దరిచేరాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. పేదలకు నిత్యం అండగా నిలిచే బాలినేని శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఎంపీగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత పేదవర్గాలపై ఉందన్నారు. పీడిత వర్గాల అభివృద్ధి కోసం జగనన్న నవరత్నాల పథకాలైన అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, వైఎస్సార్ చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, విదేశీ విద్యావిధానం, ఆరోగ్యశ్రీ, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద వంటి అనేక సంక్షేమ పథకాలు ఒకే దఫా అమలుల్లోకి వచ్చి పేదలకు ఎనలేని ఉత్సాహాన్ని తీసుకువచ్చాయన్నారు. విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి అంబేడ్కర్ ఆశయాలకు జగనన్న ఊపిరి పోశారని, అంబేడ్కర్ ఆలోచనలతో ముందుకు సాగుతున్న జగనన్న పాలనకు మనం అండగా నిలవాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పత్రా బంగారం, అంబేడ్కర్ సేవా సమితి కన్వీనర్ చవల సురేష్, మాల యువసేన జిల్లా అధ్యక్షుడు మేడికొండ విద్యాసాగర్, మాదిగ చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ లక్కెపోగు వెంకట్రావు, దళిత నాయకుడు రవి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీలోకి 10 కుటుంబాలు


వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): చీమకుర్తి మండలంలోని జోరుగా టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. బుధవారం తొర్రగుడిపాడు గ్రామంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేల్పుల నాగేశ్వరరావు, ఆడక అంకయ్య, గద్దల అబ్రహం, మన్నెం పోతురాజు, మన్నెం ఆంజనేయులు, దమ్మాల అంజయ్య, పులి బాలకోటయ్యలకు చెందిన 10 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న అమలు చేసిన చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఆయనను మరోసారి సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో చీమకుర్తి మండల ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి


ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): పేదలకు సంక్షేమ ఫలాలు ఇళ్లకే చేరాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా చీమకుర్తి మండలంలోని కేపీ పాలెం గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2024 ఎన్నికల మేనిఫెస్టోలో కూడా నవరత్నాలను కొనసాగిస్తూ క్రమంగా నగదు కూడా పెంచుతూ పేదల ప్రభుత్వం వైఎస్సార్ సీపీ నిర్ణయం తీసుకుందన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఐదేళ్లుగా సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధి, 2024 మేనిఫెస్టో గురించి వివరించారు. చంద్రబాబు మేనిఫెస్టోలో ప్రకటించిన మోసపూరిత వాగ్దానాలను ఎవరూ నమ్మొద్దని, గతంలో కూడా చంద్రబాబు భారీగా హామీలిచ్చి అధికారంలోకి రాగానే పూర్తిగా విస్మరించారని గుర్తు చేశారు. ప్రజలంతా ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు ఎమ్మెల్యేగా డాక్టర్ మేరుగు నాగార్జునని, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించి టీడీపీకి గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ చీమకుర్తి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, చీమకుర్తి మండలం ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, వసంతరావు, మోహన్, పేరయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'పచ్చ'కారు బీభత్సం..!

- అర్ధరాత్రి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాన్వాయ్‌లోని కారు
- విద్యుత్ సరఫరా నిలిచిపోయి రాత్రంతా అవస్థపడిన ప్రజలు


విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన టీడీపీ అభ్యర్థి కాన్వాయ్‌లోని కారు

సంతనూతలపాడు (చీమకుర్తి): టీడీపీ సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి బీఎన్ విజయకుమార్ కాన్వాయ్‌లోని కారు మంగళవారం అర్ధరాత్రి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి బీభత్సం సృష్టించింది. ఈ సంఘటన సంతనూతలపాడులోని తహసీల్దార్ కార్యాలయం వద్ద చోటుచేసుకుంది. అతివేగం కారణంగా జరిగిన ఈ ప్రమాదంతో విద్యుత్ స్తంభం పూర్తిగా ఓ పక్కకు ఒరిగిపోయింది. ఫలితంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాత్రంతా విద్యుత్ లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్రస్థాయిలో అవస్థపడ్డారు. విద్యుత్ స్తంభం తీగలు తెగిపడి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేదని, పగటి వేళ అయితే ఏకంగా ప్రాణనష్టం జరిగి ఉండేదని స్థానిక ప్రజలు ఆందోళన చెందారు. ప్రమాదానికి కారణమైన టీడీపీ వారిపై, కారుపై ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతో విద్యుత్ అధికారులు మరమ్మతుల గురించి పట్టించుకోలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకుని త్వరగా మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ ఐపీఎస్ అధికారులు


ట్రైనీ ఐపీఎస్ అధికారులతో కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: జిల్లాకు వచ్చిన ట్రైనీ ఐపీఎస్ అధికారులు బుధవారం ప్రకాశంభవనంలో కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జాయింట్‌కలెక్టర్ గోపాలకృష్ణలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల సమయంలో విధుల నిర్వహణపై ఐపీఎస్‌లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఇతర అంశాలపై కలెక్టరేట్ నుంచి పర్యవేక్షించేలా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోలు కేంద్రాన్ని సందర్శించారు. వివిధ నోడల్ అధికారులు కంట్రోలు రూము చేసే పనివిధాన్ని వివరించారు.

## ఐదు వేల పనిదినాలు కల్పించాలి

మద్దిపాడు: ఉపాధి కూలీలకు మండల వ్యాప్తంగా ప్రతిరోజూ ఐదు వేల పనిదినాలు కల్పించాలని ఏపీడీ వెంకటస్వామి సూచించారు. బుధవారం స్థానిక ఏపీఓ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఉపాధి హామీ కూలీకి రూ.280 కనీస కూలి వచ్చే విధంగా చూడాలని ఏపీఓను ఆదేశించారు. ఆయన వెంట ఏపీఓ ధనుంజయ, జేఈ కిషోర్‌కుమార్, టీఏ సోమేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## 87 శాతం ఓటింగ్ నమోదు

- పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న పొరుగు జిల్లాల ప్రభుత్వ ఉద్యోగులు


కేంద్రీయ విద్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: జిల్లాలో ఎన్నికల విధులు, అత్యవసర విధులు నిర్వహించే పొరుగు జిల్లాల ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 87 శాతం మంది నమోదైనట్లు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. స్థానిక కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం పరిశీలించారు. పొరుగు జిల్లాల్లో ఓటు ఉండి ప్రకాశం జిల్లాలో పనిచేసే ఉద్యోగులకు 6, 7, 8 తేదీల్లో ఓటు వేసే అవకాశం కల్పించామన్నారు. మొత్తం 2,870 మందికిగానూ మూడు రోజుల్లో 2,497 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. కలెక్టర్‌తో పాటు పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి విశ్వేశ్వరరావు, ఏఆర్‌ఓ ఝాన్సీలక్ష్మి, వైఎస్సార్ సీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, ఇతర పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

**నేడు కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం...**

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ బుధవారంతో ముగియగా, ఎన్నికల సంఘం ఒక్కరోజు పొడిగించి మరో అవకాశం కల్పించిందని కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. దీంతో గురువారం కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.







సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

ఒంగోలు డివిజన్

90102 24456 90103 57744 90102 02762

Office mail : sakshiongads@gmail.com